ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 17, డిసెంబరు, 2014

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని, యాదగిరిగుట్ట ప్రాంతాన్నంతా పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని బుధవారం సందర్శించుకున్నారు. అనంతరం దేవాలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు.

## ఇందులో ముఖ్యమంత్రి వెల్లడించిన అంశాలు

1. యాదగిరి గుట్ట సమీపంలోని అటవీ ప్రాంతాన్ని నరసింహ అభయారణ్యంగా మార్చాలి. జింకల లాంటి జంతువులను, ఆధ్యాత్మిక మొక్కలను పెంచాలి.
2. ప్రభుత్వ భూములను సర్వే చేయాలి. ఖాళీగా ఉన్న రెవిన్యూ భూములను టెంపుల్ అథారిటీకి అప్పగించాలి.
3. రెవిన్యూ, అటవీ భూముల మధ్య ఉన్న ప్రైవేటు స్థలాలను కూడా సేకరించాలి.
4. గుట్ట పైన ఉన్న అస్థవ్యస్త కట్టడాలను తొలగించాలి.
5. గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేయడానికి అనువుగా రెండున్నర ఎకరాలను సౌకర్యవంతంగా, సుందరంగా తీర్చిదిద్దాలి.
6. అతిపెద్ద ఆంజనేయ విగ్రహాన్ని నెలకొల్పడానికి అనువైన స్థలాన్ని నిర్ధారించాలి.
7. గరుత్మంతుడి విగ్రహం వద్ద ప్లాట్‌ఫాం నిర్మించాలి.
8. అందరికి కనిపించే విధంగా గోపుర నిర్మాణం జరగాలి.
9. యాదగిరిగుట్టలో దైవ సంబంధ కార్యక్రమాలే జరిగేలా చర్యలు తీసుకోవాలి.

ఈ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత, కలెక్టర్ చిరంజీవులు, ఎమ్మెల్సీ పూల రవీందర్, దేవస్థాన అభివృద్ధి కమిటీ స్పెషల్ ఆఫీసర్ కిషన్‌రావు, దేవాలయ స్థపతి, పూజారులు, రెవిన్యూ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం